క్లుప్తంగా

క్రీడాపోటీల పోస్టర్లు ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

ఖమ్మంలీగల్: రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల మహిళా న్యాయవాదుల క్రీడాపోటీలు ఫిబ్రవరి 1, 2 తేదీల్లో నిర్వహించనున్నట్టు నిర్వాహకుడు, న్యాయవాది తాళ్లూరి దిలీప్ తెలిపారు. ఈ మేరకు సోమవారం క్రీడాపోటీల పోస్టర్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ ఆవిష్కరించారు. ఈ పోటీలకు అన్ని జిల్లాల బార్ అసోసియేషన్ మహిళా న్యాయవాదులను ఆహ్వానిస్తున్నామని, వసతి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. బార్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, కొత్త వెంకటేశ్వరరావు, దిరిశాల కృష్ణారావు, వై.శ్రీనివాస్, బిచ్చాల తిరుమలరావు, పద్మావతి, క్రాంతి, లలిత, కల్యాణి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ప్రథమ బహుమతి

నేలకొండపల్లి: ఖమ్మంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ యువజన ఉత్సవాల్లో దేశభక్తి గేయం రచన పోటీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థిని రిజ్వానా ప్రథమ బహుమతిని సాధించింది. ఈ మేరకు విద్యార్థినిని సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ పరంజ్యోతి అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వరరెడ్డి, ఎన్ఎస్ఎస్ పోగ్రాం అధికారి ఎన్.శ్రీనివాసరావు, అధ్యాపకులు వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని ప్రకాష్‌నగర్ సబ్ స్టేషన్ 11 కేవీ గాంధీచౌక్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లకు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–1 ఏఈ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకాష్‌నగర్, ఎఫ్‌సీఐ లైన్, బీజాలవారి తోట, సుందరయ్యనగర్, రాజేంద్రనగర్ స్కూల్ బోసు బొమ్మ సెంటర్, సంఘమిత్ర కోల్డ్ స్టోరేజీ లైన్, వడ్డెర కాలనీ, పత్తి మార్కెట్, మిర్చి మార్కెట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. బురహాన్‌పురం సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఎన్ఎస్‌పీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఉదయం 9 నుంచి 12 గంటల వరకు సరిత క్లినిక్ సెంటర్, క్యూర్ హాస్పటల్, శ్రీదేవి నర్సింగ్ హోమ్, బాబూరావు పెట్రోల్ బంక్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–2 ఏఈ తెలిపారు.

ఖమ్మంఅర్బన్: నగరంలోని ఖమ్మం 132 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా మంగళవారం ఉదయం 9.30 గంటల నుండి 11.30 గంటల వరకు పారిశ్రామిక ప్రాంతం, కైకొండాయిగూడెం, అంకమ్మగుడి, పాండురంగాపురం, గణేష్‌టౌన్‌షిప్, అమరావతినగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని బల్లేపల్లి ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

దళిత వాడల్లో సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: ఎన్నికల ముందు దళితులకిచ్చిన హామీలు అమలు చేయాలని, దళిత వాడల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్ చేశారు. పాపిట్ల సత్యనారాయణ అధ్యక్షతన ఖమ్మం సుందరయ్య భవనంలో సంఘ పాలేరు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతీ దళిత వాడకు రెండెకరాల శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని జీవో ఉన్నప్పటికీ అమలుకాక ఉన్నచోట ఆక్రమణకు గురవుతున్నాయన్నారు. సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు బండి రమేష్, డివిజన్ ఇన్‌చార్జ్ పాపిట్ల సత్యనారాయణ, కొమ్ము శ్రీను, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీర్, పొట్ట పింజర స్టాలిన్, భాస్కరరావు, రామనాథం, రాంబాబు, సైదులు, రాము, వెంకట్రావు ఉన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని మాల మహానాడు సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం అంబేడ్కర్‌పై వ్యాఖ్యలు నిరసనగా బీజేపీ జిల్లా కార్యాలయాన్ని ముట్టడి చేయటానికి యత్నించగా పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నాయకులు గుంతేటి వీరభద్రం, మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్, దామల్ల సత్యనారాయణ, కొరివి దయానంద్, కొట్టే సుధాకర్, శ్రీనివాస్, గాదరి బాబు, కరాటే వేణు, జమ్మి వీరబాబు, మల్లయ్య, కుమ్మరి వీరబాబు, దారా సంజీవరావు, రమేష్, వెంకన్న, మీనయ్య, తోగరు భాస్కర్, నరసింహారావు, మున్నా, నవీన్, సైదా, ప్రభాకర్, ఉపేందర్ ఉన్నారు.

ఐదు కేంద్రాలుగా జోనల్..

కేఎంసీలో పాలన వికేంద్రీకరణకు ఏర్పాట్లు
- ప్రతీ జోన్‌లో నాలుగు విభాగాలతో కార్యాలయం
- శానిటేషన్, టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, రెవెన్యూ సేవలు అక్కడే..
- సంక్రాంతిలోపు కార్యాలయాలు ప్రారంభం

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ ద్వారా నగర ప్రజలకు అందించే సేవలను వారి దరికి చేర్చేందుకు అధికారులు చర్యలను వేగవంతం చేశారు. జోనల్ విధానంతో పరిపాలనను ప్రజలకు దగ్గర చేయవచ్చనే ఉద్దేశంతో ఐదు జోన్లను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించినట్లు తెలిసింది. నగరానికి తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణ దిక్కులతో పాటు నగరానికి మధ్యలో మొత్తం ఐదు జోనల్ కార్యాలయాలు ఉండేలా ఏర్పాట్లు చేయాలని టౌన్‌ప్లానింగ్ అధికారులకు కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశాలు జారీ చేశారు. దీంతో నగరంలోని ఆయా ప్రాంతాల్లో కార్పొరేషన్, ప్రభుత్వ కార్యాలయాలను అధికారులు పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాలు లేని ప్రాంతాల్లో అవసరమైతే అద్దె భవనాలను వినియోగించుకునేందుకు ఆలోచనలు చేస్తున్నారు.

ఐదు కార్యాలయాలు..
కార్పొరేషన్‌లో 60 డివిజన్ల పరిధిలో సుమారు ఐదు లక్షల మంది జనాభా నివాసం ఉన్నట్లు అధికారులు లెక్కలు వేస్తున్నారు. ప్రతీ 90 వేల నుంచి లక్ష జనాభాకు ఒక జోనల్ కార్యాలయం చొప్పున నగరంలో మొత్తం ఐదు జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే నగరం జనాభా, విస్తీర్ణం, ఇతర అంశాలను అధికారుల నుండి నివేదికల రూపంలో తీసుకొని, ఈ కార్యాలయాలను ఏఏ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందనే అంశాలను పరిశీలించారు.

పరిష్కారం అక్కడ నుండే..
డివిజన్లలో స్థానికంగా ప్రజలకు ఎదురయ్యే సమస్యలతో పాటు రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, శానిటేషన్ తదితర సమస్యలపై కార్యాలయానికి వచ్చి అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ ఫిర్యాదులను పరిశీలించి, ఆయా విభాగాల అధికారులకు పంపించి, క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యను పరిష్కరించాలంటే వారాలు గడుస్తున్నాయి. జోనల్ ఆఫీసులను ఏర్పాటు చేస్తే ఆయా సమస్యలపై అక్కడ కార్యాలయాల్లోనే అధికారులకు అందజేసి వెంటనే ఆయా విభాగాల సిబ్బందితో పరిష్కరించవచ్చని అంచనా వేస్తున్నారు.

జోనల్ సిబ్బంది వీరే..
ప్రతీ జోనల్ కార్యాలయానికి ఒక జోనల్ ఆఫీసర్‌తో పాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్/ జవాన్, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్, ఇంజనీరింగ్ అధికారి, ఆర్ఐ/బిల్ కలెక్టర్, ఎలక్ట్రీషియన్, అటెండర్, జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ లను ఏర్పాటు చేయనున్నారు. వీరంతా ఉదయం జోనల్ ఆఫీసులో ప్రజలకు అందుబాటులో ఉండి, అక్కడ సమస్యలను తెలుసుకోవడంతో పాటు పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు. సాయంత్రం తిరిగి కేఎంసీ కార్యాలయంలో తమ విధులను కొనసాగించనున్నారు.

కార్యాలయాల ఏర్పాటు వేగవంతం..
జోనల్ కార్యాలయాల ఏర్పాటు ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి ప్రణాళికను అధికారులు రూపొందించారు. నగరంలోని గొల్లగూడెం రోడ్డు, ఖానాపురం, గాంధీపార్క్, పాత మున్సిపల్ కార్యాలయం, గెల్లా కేశవరావు పార్క్, కొత్త మున్సిపల్ కార్యాలయాల్లో జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు పరిశీలించారు. వీటిని మరోసారి కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలన చేసి, వాటితో పాటు మరికొన్ని భవనాలను పరిశీలన చేయనున్నారు. రెండు మూడు రోజుల్లో భవనాల ఎంపిక పూర్తి చేయనున్నారు. ఆయా ప్రాంతాల్లో జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేసి సంక్రాంతి పండుగ లోపు వాటిని ప్రారంభించుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు.


ఖమ్మం నగర మ్యాప్

ప్రణాళికలు సిద్ధం చేశాం..



జోనల్ కార్యాలయాల ఏర్పాటుపై ప్రణాళికలను పూర్తి చేశాం. కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు అవసరమైన భవనాలను గుర్తిస్తున్నాం. మరో మూడు రోజుల్లో వీటిని గుర్తించి, కార్యాలయాలను ఏర్పాటు చేస్తాం. సంక్రాంతి పండుగ లోపు వీటిని ప్రారంభించి, అక్కడ నుండే పరిపాలన సాగేలా చూస్తాం.
– అభిషేక్ అగస్త్య, కమిషనర్, కేఎంసీ

డంపింగ్‌యార్డులో వ్యర్థాల తూకం


తూకం వేయిస్తున్న ఉద్యోగులు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో సేకరించిన వ్యర్థాలకు డంపింగ్‌యార్డ్‌లో తూకం వేస్తున్నారు. ఈ మేరకు కార్మికుల ధర్నాతో చెత్త సేకరణ పూర్తి స్థాయిలో జరగలేదు. సోమవారం డంపింగ్‌యార్డ్‌కు వచ్చిన కొద్దిమేర వ్యర్థాలను తూకం వేయించారు. మరో మూడు రోజుల పాటు వ్యర్థాలను తూకం వేసిన తర్వాత రోజువారీగా సరాసరిన ఎంత చెత్త సేకరిస్తున్నారనే లెక్కలను అధికారులు తీయనున్నారు.

విద్యార్థులు ధైర్యం కోల్పోవద్దు

కామేపల్లి: విద్యార్థులు ఏ పరిస్థితుల్లోనూ ధైర్యం కోల్పోకుండా ఉండాలని, నిరంతర సాధన చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని హెల్ప్ ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ కరుణాకర్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ విద్యాసాగర్, ఎన్ఎస్ఎస్ పీఓ వినోద్‌బాబు, అధ్యాపకులు సతీష్, నరేష్‌కుమార్, రేవతిలక్ష్మీ, శ్రీనివాస్, అక్బర్‌పాషా, గౌసియాబేగం, కృష్ణమూర్తి ఉన్నారు.

ఆంక్షలు ఎత్తివేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఆంక్షలు ఎత్తివేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్‌లు కోరారు. సోమవారం డిప్యూటీ కమిషనర్ షఫీ ఉల్లాల్‌కు వినతిపత్రం అందజేశారు. జబ్బర్, నవీన్‌రెడ్డి, తిరుపతిరావు, మీరా సాహెబ్, శ్రీనివాసరావు, ఉపేంద్ర ఉన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ఖమ్మంఅర్బన్: ఇటీవల మరణించిన కార్పొరేటర్ మల్లీదు జగన్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నగరంలోని బల్లెపల్లిలో సోమవారం ప్రారంభించారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.25,116, ద్వితీయ బహుమతి రూ.15,116 అందజేస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. తృతీయ బహుమతి గరిడేపల్లి చిన్న దుర్గయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అందజేస్తున్నట్టు తెలిపారు. జగన్ కుమారుడు మనీష్, జగన్ యూత్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ


అభినందిస్తున్న హెచ్ఎం, తదితరులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని కై కొండాయిగూడెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఖమ్మంలో జరిగిన కరాటే పోటీల్లో ప్రతిభ చూపి బంగారు పతకాలు సాధించినట్లు హెచ్ఎం శ్రీదేవి తెలిపారు. ఈ మేరకు సోమవారం సదరు విద్యార్థులను అభినందించారు. పోటీల్లో భాగ్యలక్ష్మి, కె.ఉషలు ప్రథమస్థానంలో నిలిచి పతకాలు అందుకున్నట్లు తెలిపారు. హెచ్ఎంతోపాటు, ఉపాధ్యాయులు, కరాటే మాస్టర్ సురేష్ తదితరులు ఉన్నారు.

సాంకేతిక నైపుణ్యాలతో ఉపాధి

నేలకొండపల్లి: సాంకేతిక నైపుణ్యాలతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయని ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు అన్నారు. నూతక్కి గంగాధర్ రావు పేరుతో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. బండి రమేష్, రామారావు, సరళ, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, బషీరుద్దీన్, కేవీ.రెడ్డి, నాగేశ్వరరావు, నరసింహారావు, పూర్ణచందర్‌ప్రసాద్, సూర్యనారాయణ, కొండలరావు, చలమయ్య ఉన్నారు.

‘రైతులను మోసం చేసిన కాంగ్రెస్’


కామేపల్లి: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు


నేలకొండపల్లి: నిరసన తెలుపుతున్న నాయకులు

కామేపల్లి: ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతులకు అనేక పథకాలు అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా కోతలు పెట్టి రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. రైతు రుణమాఫీ రూ.2 లక్షలు చేయాలని, రైతు భరోసా రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్ ఎదుట సోమవారం బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. మూడ్ కృష్ణప్రసాద్‌నాయక్, మల్లెంపాటి శ్రీనివాసరావు, ఆంతోటి అచ్చయ్య, నున్నావత్ సూర్య, అజ్మీర రాజునాయక్, ఆదూరి ప్రసాద్, ముత్యం రామకృష్ణ పాల్గొన్నారు.

నేలకొండపల్లి: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పొట్టి శ్రీరాముల సెంటర్‌లో రైతు సంఘీభావంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, నాయకులు నంబూరి సత్యనారాయణ, నెల్లూరి లీలాప్రసాద్, శీలం వెంకటలక్ష్మి, వాజిద్, గొలుసు రవి, కొండ కనకప్రసాద్, మాదాసు ఆదాం, కర్ల బాలస్వామి, పాకనాటి గోపిరెడ్డి, వి.రామారావు పాల్గొన్నారు.

శ్రీ వాసవీ దేవాలయం చైర్మన్‌గా మేళ్లచెరువు


నియామక పత్రం అందజేస్తున్న శ్రీరాములు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని గుట్టల బజార్ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయం చైర్మన్‌గా ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవాధ్యక్షుడు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలయ సభ్యుల నిర్ణయం మేరకు మేళ్లచెరువును చైర్మన్‌గా ఎన్నికల అధికారి పీబీ శ్రీరాములు సోమవారం ప్రకటించి నియామక పత్రం అందించారు. మెళ్ల చెరువు ఎన్నికపై ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ చిన్ని కృష్ణారావు, ఉపాధ్యక్షుడు జీవై నరేష్, బిజ్జాల ఈశ్వరరావు, శ్రీనివాసరావు, గోపాల్‌రావు, శ్రీనివాస్, సుదర్శన్, రాయపూడి వెంకట్, రాధాకృష్ణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

కేఎంసీ గ్రీవెన్స్‌కు 15 ఫిర్యాదులు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 15 ఫిర్యాదులు అందాయి. మేయర్ పునుకొల్లు నీరజ, అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా లు ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అధికంగా రెవెన్యూ విభాగంకు సంబంధించిన ఫిర్యాదులు రావడంతో వాటిని పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అందజేశారు.

అవార్డు అందుకున్న రమాదేవి



ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మంకు చెందిన దగ్గుపాటి రమాదేవి హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకున్నారు. హోప్ స్వచ్ఛంద సేవాసమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యాన ఈ అవార్డు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డు ప్రకటించడంపై కృతజ్ఞతలు తెలిపారు

నేడు నిరసన

కూసుమంచి: కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం బీజేపీ రాష్ట్ర ఓబీసీ కమిటీ పిలుపుమేరకు తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసనలు చేపట్టనున్నామని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం పాలేరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాపారావు, నాయకులు ఏలూరి నాగేశ్వరరావు, సోమనపల్లి వెంకన్న, నరేష్, మురళి, వెంకటేశ్వర్లు, ఉపేందర్ రెడ్డి, మహేందర్ నాయక్, రాములు ఉన్నారు.

సామాజిక సేవ అభినందనీయం

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్


క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

ఖమ్మం సహకారనగర్: సామాజిక సేవ వరమని, అలా సేవ చేస్తూనే సామాజిక చైతన్యం, అభివృద్ధికి కృషి చేస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు బాధ్యులు అభినందనీయులని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ట్రస్టు ఆధ్వర్యాన రూపొందించిన క్యాలెండర్లను సోమవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అదనపు కలెక్టర్ శ్రీజ, అసిస్టెంట్ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశ పుల్లయ్యతో పాటు కనపర్తి వెంకటేశ్వర్లు, నంబూరి శంకర్‌రావు, ఏనుగు వెంకటేశ్వరరావు, నలజాల వెంకట్రావు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన రాకాసితండా వాసులు
తిరుమలాయపాలెం: భారీ వర్షాలు వరదలతో తీవ్రంగా నష్టపోయిన తమను ఆదుకోవాలని కోరుతూ సోమవారం రాకాసితండా వాసులు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను కోరారు. వరదలతో ఇళ్లు కొట్టుకుపోగా నూతన గృహాలు మంజూరు చేయాలని, దెబ్బతిన్న పంటలు బాగు చేయించి పంటల సాగుకి అనుకూలంగా చదును చేయించాలని కోరారు. గుగులోత్ మోహన్ అజ్మీర మోహన్, దేశ్య, శంకర్, దాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు


రికార్డులు పరిశీలిస్తున్న సైదులు

కామేపల్లి: ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే గర్భిణులకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు అన్నారు. కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పీహెచ్‌సీలో గర్భిణుల సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సుఖ ప్రసవాలపై వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు.. గ్రామాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలు సీజనల్ వ్యాధులబారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విధులపై నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నెల్లూరి చందన, ఏఎన్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రియాంకగాంధీపై వ్యాఖ్యలు సరికాదు

నేలకొండపల్లి: కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీపై రమేష్ బిధూరి వ్యాఖ్యలు సరికాదని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రియాంకపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు. నాయకులు బోయిన వేణు, బచ్చలకూరి నాగరాజు, యడవల్లి నాగరాజు, కడియాల నరేష్ పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీపై బీజేపీ నాయకుడు రమేష్ బిధూరి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని కాంగ్రెస్ జిల్లా నాయకులు భూక్యా సురేష్‌నాయక్ అన్నారు. గతంలోనే బిందూరి మహిళలను కించపరిచే విధంగా వ్యవహరించారని, తక్షణమే ప్రియాంకగాంధీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

వర్గీకరణ అమలులో నిర్లక్ష్యం చేస్తే సహించం


మాట్లాడుతున్న ఆనందరావు

ఖమ్మంరూరల్: ఎస్సీ వర్గకరణ చట్టం అమలులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ సభ్యుడు వి.ఆనందరావు తెలిపారు. మండలంలోని తల్లంపాడులో జరిగిన సంఘం గ్రామసభలో ఆయన మాట్లాడుతూ... వర్గీకరణ అమలు కోరుకునే రాష్ట్రాలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి వర్గీకరణ జీఓను అమలు చేయడానికి సీఎం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో మాదిగలు నిర్వహించే ఆక్రందన ర్యాలీని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లపల్లి రాములు, ఎర్ర వెంకటేశ్వర్లు, బొడ్డు రాంబాబు, చంద్రమోహన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ఏర్పాటు చేయాలని వినతి

కూసుమంచి: రైతులకు అందుబాటులో ఉండేలా మండలంలోని నేలపట్ల గ్రామంలో నూతన ప్రాథమిక సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నేలపట్లలో నూతన సొసైటీ కార్యాలయాన్ని, గోడౌన్‌ను ఏర్పాటు చేయటంతో ప్రస్తుతం ఉన్న సొసైటీపై భారం తగ్గి రైతులకు వెసులుబాటు కలుగుతుందన్నారు. మాజీ సర్పంచ్ పాలకుర్తి వీరబాబు, తుడుం వీరయ్య, జాల శోభన్‌బాబు, నూకల వెంకటేశ్వర్లు, నరేందర్, రెంటాల నాగరాజు, బాణాల ఉపేందర్ ఉన్నారు.

12న ముగ్గుల పోటీలు


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మేయర్, తదితరులు

ఖమ్మం మామిళ్లగూడెం: సంక్రాంతిని పురస్కరించుకొని ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఈనెల 12న ఎస్‌వీ ఫొటోగ్రఫీ ఆధ్వర్యంలో నిర్వహించే ముగ్గుల పోటీ కరపత్రాలను ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో సోమవారం మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా ఆవిష్కరించారు. నిర్వాహకులు పాటిబండ్ల వీరవరప్రసాద్ మాట్లాడుతూ... మొదటి, ద్వితీయ బహుమతులుగా ఫ్రిడ్జ్, గ్రైండర్, గ్యాస్‌స్టవ్ వాటితో పాటుగా పది కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు 9849100230, 9848796365, 7095229292లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలన్నారు. నాగేశ్వరరావు, అప్పారావు, రవీందర్, కార్పొరేటర్లు అంజిరెడ్డి, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా రూ.15వేలు అందించాలి


మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

తిరుమలాయపాలెం: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని తిప్పారెడ్డిగూడెంలో ఆయన మాట్లాడుతూ.. రైతుభరోసా రూ.12 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరికాదని, వెంటనే ఎకరాకు రూ.15 వేలు అందించాలన్నారు. హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమయిందని, రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని తక్షణమే రెండు లక్షలు ఉన్న రైతన్నకి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, అచ్చా ఉప్పలయ్య, గొర్రెపాటి వీరస్వామి, ఆమ్మోజు బ్రహ్మాచారి, పెరం వెంకటేశ్వర్లు, షబ్బీర్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఓటర్ల తుది జాబితా విడుదల

తిరుమలాయపాలెం: నూతన ఓటర్ల జాబితాను మండలంలోని ఆయా పోలింగ్ కేంద్రాల్లో సోమవారం విడుదల చేయగా అన్ని పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ జాబితాను ప్రదర్శించారు. మండలంలో 50,458 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 24,370 ఉండగా స్త్రీలు 26,088 మంది ఓటర్లు ఉన్నారు. 40 పంచాయతీల్లో 64 పోలింగ్ బూత్‌ల్లో జాబితాను అందుబాటులో ఉంచామని తహసీల్దార్ పీవీ.రామకృష్ణ తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి


కేఎంసీ ఎదుట ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు

ఖమ్మంమయూరిసెంటర్: మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రెండవ పీఆర్‌సీలో కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య, సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణం వెంకటేశ్వరరావులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతూ సోమవారం టీయూసీఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో కేఎంసీ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏళ్ల తరబడి విధులు నిర్వర్తిస్తున్నా వీరికి కనీస వేతనాలు అందడం లేదని, కార్మికుల నియామకాల్లో న్యాయస్థానాలు ఆదేశాలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. కేటగిరీల వారీగా వేతనాలు ఇవ్వాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలన్నారు. శ్రీను, దొడ్డ నరసింహారావు, వెంకటరమణ, బొల్లికొండ పద్మ, దున్న గురువయ్య, కిన్నెర నారాయణ, తూరుగంటి వెంకటేశ్, లాజరు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.